
# వేట



## —సి. ఎస్. రావు

వంతబుటుసు లోని తేనెపట్టులా దసరా పండుగ ముందు బజారు బాగా రద్దీగా ఉంది. ధరలు మండుతు న్నా, కొనేవాళ్ళు కొంటూనే ఉన్నారు, అమ్మేవాళ్ళు అమ్ముతూనే ఉన్నారు సరుకులు. రాత్రి తొమ్మిది గంటలు దాటింది. జనం రద్దీ తగ్గుముఖం పట్టింది. షాపులు అలసట తీర్చుకుంటు న్నాయి. సేట్ రాజలింగం ఒకసారి గడియారం చూసి, 'ఒరేయ్! ఆ చీరలు, తానులు సర్దెయ్యండిరా. పది కావస్తోంది' అన్నాడు పనివాళ్ళని ఉద్దేశించి. పనివాళ్ళు ఇంటికి పోవాలన్న హడావిడిలో క్షణాల మీద చెల్లాచెదురుగా పరిచి ఉన్న చీరల్ని, బట్టల తానుల్ని చక్కగా మడతలు పెట్టి బీరువాల్లో సర్దేశారు. గిరాకీ బాగా తగ్గుముఖం పట్టడంతో అలవాటు ప్రకారం షాపులన్నీ కట్టేశాడు రాజలింగం.

'లెక్క టాలీ అయిందా?' అన్నాడు రాజలింగం పెద్ద గుమాస్తా రామదాసు నుద్దేశించి.

'అయిందండి. మొత్తం ఈ రోజు సేల్స్ ఆరువేల ఎనిమిది వందలు' అంటూ నోట్లకట్టల్ని సేట్ రాజలింగం ముందు ఉంచాడు. సేట్ రాజలింగం ఆ డబ్బును లెదర్‌బాగ్‌లో పెట్టుకుంటూ 'రేపొద్దున్నే నువ్వు బొంబాయికి బయలు దేరు. పండగ ఇంకా నాలుగైదు రోజు లుంది. ఆ తరవాత దీపావళీకూడా ఉంది. అప్పుడే మన షాపులో సరుకులో వెరైటీలు తగ్గిపోయాయి' అన్నాడు.

'ఈ వారం పొడుగునా బేరం బాగా సాగింది కదండీ' అన్నాడు రామదాసు.

'అందుకే రేపు బొంబాయికి వెళ్ళి కావలసిన వెరైటీలు కొని వెంట తీసు కొచ్చెయ్యి. ఎక్కువగా టెరిలీన్లు, టెరీ కాట్‌లు, నైలెక్స్‌లూను ఈ రోజుల్లో కావలసినవి. కంచిపట్టు చీర, బెనారస్, ధర్మవరం—వీటికి గిరాకీ లగ్గసరి రోజుల్లో కాని, పండగలకి అంతగా ఉండదు.'

'నిజమేనండి. ఇప్పుడు క్రేప్‌చిలాన్, టెరిలీన్, టెరికాట్, నైలెక్స్‌ంటేనే డిమాండు. అవే ఎక్కువగా తెస్తాను. ఏభై ఏళ్ళు పైబడిన వాళ్ళుకూడా వీటికే ఎగబడుతున్నారు.'

'అంతే మరి. కాలాన్నిబట్టి అభిరుచులూ మారుతూ ఉంటాయి.'


'మీ అభిరుచిలో మాత్రం మార్పు లేదు కదా! దాదాపు పాతికేళ్ళ క్రితం నేను మీ షాపులో పని కుర్రాడిగా చేరిన నాడు తమరు ఏం కడుతున్నారో ఈనాడూ అదే. ఆ బెంగుళూర్ సిల్కు లాల్చీ, గ్లాస్గో పంచె, భుజం మీద బిళ్ళమడత కండువా' అన్నాడు రామదాసు.

'సర్లే, నీలో మాత్రం ఏం మార్పుంది! ఆ రోజుల్లో నిక్కరు, బనియను కట్టే వాడివి. ఇప్పుడు ఆ ముతక పంచె, హాఫ్ చేతుల ఖద్దరు చొక్కా — అంతేగా!' అన్నాడు రాజలింగం నవ్వుతూ.

'తాహతు మరిచిపోయి పరుగెడితే ఎలా చెప్పండి?' అన్నాడు రామదాసు వినయంగా.

'అదిసరే. నాతో ఇంటికి రా. నీకు డబ్బు ఇస్తాను. తీసుకెడుదువు గాని. ఉదయాన్నే రైలుకి నువ్వెళ్ళిపోవచ్చు, మళ్ళీ షాపుకి రానక్కర లేకుండా' అంటూ రిక్షా ఎక్కాడు రాజలింగం, రామదాసు షాప్ తలుపులు మూసి ఇచ్చిన తాళాలు అందుకుంటూ. రిక్షా వెళ్ళిపోయింది.

వెనకనే రామదాసు సేట్ రాజలింగం ఇంటికి కాలినడకని బయలుదేరాడు. రాజలింగం ఒక్కడే రిక్షాలో వెడుతూన్నా,




వచ్చు గలరా? సాయంత్రం పంపిస్తాను మళ్ళీ' అన్నాడు రామదాసు ఫోన్‌లో. ఇచ్చి పుచ్చుకోవడం వ్యాపార సరళే.

కాని, రామదాసు తనకి ఫోన్ చేసి అడగడం రాజలింగానికి గుండెల్లో గునపం దింపేసినట్లనిపించింది. 'నన్నే నెక్కిరిస్తున్నాడన్న మాట' అనుకున్నాడు. 'సరే, పంపించు ఎవర్నైనా' అని ఫోన్ పెట్టేశాడు. తన మాటకి రాజలింగం ఇస్తున్న విలువకు రామదాసు లోలోన మురిసి పోయాడు. అన్న మాట ప్రకారం తీసు కున్న మూడు వేలూ ఆ రోజు సాయంత్రమే తిరిగి పంపించేశాడు.

ఆ మర్నాడు రాత్రి పది గంటల వేళ రాజలింగం తిన్నగా షాపు మూసి రామదాసు ఇంటికి వెళ్ళాడు. రెండు గదులు, వసరా. అద్దెకొంప. తలుపు తట్టాడు. భోజనం చేస్తున్న రామదాసు రాజలింగం గొంతు వినగానే ఉలిక్కి పడి లేచి చెయ్యైనా కడుక్కోకుండా వెళ్ళి తలుపు తెరిచాడు. ఎక్కడ కూర్చో మనాలో తోచక తబ్బిబ్బయ్యాడు. రాజలింగమే అక్కడ ఉన్న ఓ కుర్చీ లాక్కుని కూర్చున్నాడు.

'బాబుగారికి మజ్జిగ తీసుకొచ్చి ఇయ్యి' అన్నాడు జానకమ్మతో రామదాసు.

'పిల్లలంతా పడుకున్నారా' అన్నాడు రాజలింగం నాందిగా.

'అవునండి' అంది జానకమ్మ మజ్జిగ గ్లాసు అందిస్తూ.

మజ్జిగ తాగుతూ, 'ఎక్కడా కనిపించడమే మానేశావ్?' అన్నాడు కాస్త నిష్ఠూరంగా రాజలింగం.

''ఏదండీ. తీరిక దొరక్క. రేపాదివారం వద్దామనుకుంటున్నాను.'

'నాకే చూడాలనిపించి వచ్చేశాను' అన్నాడు రాజలింగం గ్లాసు కింద పెడుతూ. గ్లాసు తీస్తున్న జానకమ్మ నుద్దేశించి, 'ఓ సారి మా ఇంటికి కూడ రమ్మా? వస్తూ పోతూ ఉంటేనే స్నేహాలైనా పరిచయాలైనాను' అన్నాడు 'రాజలింగం.

జానకమ్మకి ఎక్కడికో ఎత్తుగా పెరిగి పోయినట్లనిపించింది. మేరు పర్వతం చీమలపుట్ట ముందు నిలబడి స్నేహానికి చేయి చాచినట్లు అనిపించిం దామెకి.

'నూలు మిల్లొకటి నాలుగేళ్ళకి లీజ్‌కి తీసుకుందామనుకుంటున్నాను. మాట లన్నీ జరిగాయి. నిన్నుకూడా వాటా దారుడుగా చేర్చుకోవాలనిపించింది.'

'అయ్యో బాబోయ్, అంత తూగ గలనా, బాబూ, నేను?'

'నే లేనా? నువ్వు పట్టిందల్లా బంగారమే, రామదాసూ. అందుకే నేనే స్వయంగా వచ్చాను. నాలుగేళ్ళకీ రెండు లక్షలు కట్టాలి మనం ముందుగానే. నాలుగేళ్ళు గడిచేసరికి నాలుగు లక్షలకి మరో నాలుగు లక్షలు సులాగ్గా చేసుకో వచ్చు.'

'కాని, అంత డబ్బు. . .'

'నీ దగ్గర ఎంతుందయ్యా?'

'ఏదండీ. ఉన్నదంతా ఆ షాపుమీదే పెట్టాను. మహా ఉంటే ఇరవై వేలు తప్పితే పాతిక. ఆ డబ్బు షాపులోంచి తీసేసినా టర్నోవర్‌కష్టమౌతుంది మళ్ళీ'

'భలే వాడివయ్యా. అవసరమైతే నే లేనటయ్యా. ఇరవై వేలు నువ్వు పెట్టు. మరో ఎనభై వేలు మా అబ్బాయి కట్నం తాలూకు సొమ్ము ఉంది. అది నోటుమీద నీ కిప్పిస్తాను. అక్కడికి నీది పావలా వాటా, నాది మూడు పావలాల వాటా.'

కాని, నాకారంగంలో ఏమీ తెలియదు కదండీ?' అన్నాడు రామదాసు.

'నాకు మాత్రం తెలుసు. చూసు కునే వాళ్ళు చూసుకుంటారు. నువ్వు నీ షాపు, నేను నా షాపు వదిలి పోనక్కర లేదు. మిగిలిన ఏర్పాట్లు అన్నీ నే చేస్తాగా? అది కాకపోయినా, పిల్లలు ఎదుగుతున్నారా. ఒక్క బట్టలషాపు ఏ మూలకయ్యా. ఎన్నాళ్ళీ అద్దె కొంపల్లో ఉండటం? నా అంతటి వాడివి నువ్వు కావాలని నా ఆశ.' అన్నాడు.

జానకమ్మ ఇంక ఉండబట్టలేక పోయింది. 'సిరి ఇంటి కొస్తుంటే మోకా లడ్డేటతా రేమిటి? ఆయ నంతగా చెబుతూంటే, వట్టి నోటు మీద ఎనభై వేలు ఇప్పిస్తానంటూంటే కాదంటాం? ఎవరండీ అంత సహాయం చేసే వా రీ రోజుల్లో! బాబుగారు చెప్పినట్టు చెయ్యండి ఇంక అడ్డు పడక' అని సమస్యని చిటికెలో తేల్చేసింది జానకమ్మ.

'చక్కగా చెప్పావమ్మా. ఇప్పు డర్థ మౌతూంది. మా రామదాసు అదృష్ట మంతా అతనిది కాదూ నీది అని. రేపు సాయంత్రం షాపుకి రా. అక్కడినుంచి ఇంటికి వెళ్ళి అన్ని విషయాలు మాట్లాడుకుందాం' అని చెప్పి వెళ్ళి పోయాడు రాజలింగం.

రాజలింగం ఎనభై వేలకి రామదాసు చేత నోటు వ్రాయించుకొని నూలు మిల్లులో వాటా ఇచ్చాడు. రామదాసు తన దగ్గరున్న ఇరవై వేలూ రాజలింగానికి ఇచ్చాడు.

నూలుమిల్లు నడుస్తూంది. మొదటి సంవత్సరం రామదాసు వాటాకి ఎనభై వేల అప్పుకీ వడ్డీ పోను పది వేలు లాభం వచ్చింది. జానకమ్మ సంతోషానికి అవధులు లేవు. రోజులు గడుస్తున్నాయి. రామ దాసుకి మిల్లు వ్యవహారాలు పట్టించుకునే టైము లేదు. అందులో అతనికి అనుభవమూ లేదు. అందుకే అతను మిల్లు వైపే పోలేదు. ఏదో మిషనరీ చెడిపోయి, కూలీల గొడవల మూలం గానూ రెండేళ్ళు మూత పడింది. రామ దాసుకి కంగారు పుట్టింది. రాజలింగం ధైర్యం చెప్పాడు. నాలుగో సంవత్సరం కూడా గడిచింది. నాలుగో సంవత్సరం చివర స్టాక్స్ గోడౌన్ కాలిపోయింది. నాలుగేళ్ళ తరవాత లెక్కలు చూసు కున్నారు.

రామదాసు తను పెట్టిన లక్షా పోను పాతిక వేలు ఇవ్వలేలాడు. గుండె ఆగిపోయినంత పనైంది.

'ఏంచేస్తావు మరి?' అన్నాడు రాజలింగం.

'ఏం చెయ్యమంటారు?' అన్నాడు రామదాసు నిర్లిప్తంగా.

'సరే, అబ్బాయికి నీ షాపు రాసి ఇచ్చేయ్ ఎనభై వేలకీను. ఆ మిగిలిన పై పాతిక వేలు నే కడతానులే. రేపటి నుంచి షాపు కొచ్చి నీ మామూలు పని నువ్వు చేసుకో. నీకూ నాకూ ఈ దండా గొంతి తప్పదు' అన్నాడు రాజలింగం.

రామదాసు 'చిత్తం' అని మాత్రం అనగలిగాడు.

జానకమ్మ ఇంటికి వచ్చిన రామ దాసుని చూసి నోరూ నెత్తీ బాదుకుంది.

'ఎందుకే ఏడుస్తావ్? చిన్న చేపను పెద్ద చేప వెంటాడి వేటాడుతుందే. పెద్దపులి కుందేలుని పేరంటానికి పిలిస్తే కుందేలు భుజా లెగరేసుకొని వెడితే, దాన్ని పెద్దపులి తాంబూలం వేసుకుంటుందిగాని తిరిగి రానిస్తుందటే, పిచ్చిదానా!' అన్నాడు రామదాసు జానకమ్మతో ఓదార్పుగా.

'మర్రిచెట్టు కింద మాను కట్టి మర్రిచెట్టునే తల దన్నా లనుకున్నాడు. మళ్ళీ ఆ నీడనే రాలిపోయాడు' అను కున్నాడు రాజలింగం.

'బలవంతమైన సర్పము చలిచీమల చేత చచ్చె' అని పద్యం చదువుతున్నాడు రామదాసు చిన్న కొడుకు. రామదాసు అదే పద్యం నెమరువేసుకుంటూ పాత ఉద్యోగానికి రాజలింగం కొట్లో గుమాస్తాగా బయలుదేరాడు. *